# బేరింగ్

—ఇంగువ అన్నపూర్ణ

బజార్లో తలొంచుకుని ఏదో ఆలోచిస్తూ నడుస్తున్న సుందరం బ్రేక్ వేసినట్టాగిపోయాడు. అటు ఇటు చూశాడు. పక్కన బట్టల దుకాణం అతను పిలుస్తున్నాడు.

"మీ తమ్ముడుగారు వూరికి వెళ్ళే ముందు బట్టలు తీసుకుని మీ ఖాతాలో రాయించారు. ఏమన్నా సర్దగలరా?"

అది అతనికి రెండో షాక్. అంతకు ముందే సూట్ కేసుల షాపతను చెప్పాడు. "మీ తమ్ముడు సూట్ కేసు పట్టుకెళ్ళాడు. డబ్బు లివ్వండి" అని. అది మొదటిది. తమ్ముడి మీద చెప్పలేనంత కోపం వచ్చింది. చెప్పి కొనుక్కుంటే వద్దంటాడా తను? అప్పులెందుకు చెయ్యడం? ఎప్పుడొస్తుందో వెధవకి బుద్ధి?

సాయంత్రం డబ్బులిస్తానని చెప్పి వచ్చేశాడు సుందరం. తనకి తెలీకుండా దుకాణాలలో ఖాతాలు పెట్టడం ఎంత అవమానం? వాళ్ళు, ఆ దుకాణాల వాళ్ళ ముందు తన పరువుంటుందా తనకి తెలీకుండా అప్పులు చేస్తుంటే?

"నీ చదువు పూర్తయ్యేసరికి మాకు పది వేలు అప్పు మిగిలింది" అన్నది వదినగారు మరిదికి ఉద్యోగం రాగానే. "నీ అబ్బ సొమ్మేమన్నా ఖర్చు పెట్టావా?" అన్నాడు మరిది వదినగారనే గౌరవం లేకుండా. చిత్తర పోయింది ఆవిడ.

* **

"స్టాంపులు తక్కువ పడినయి డబ్బులు కట్టండి" అన్నాడు పోస్టుమేన్ కేశవతో. ఇంటి నుంచి వచ్చింది ఉత్తరం. అన్నగారు రాశాడు. ఉత్తరాన్ని అటు ఇటు తిప్పి కాస్సేపు ఆలోచించాడు కేశవ. తిరిగి ఉత్తరాన్ని పోస్టుమేన్ చేతిలో పెట్టేసాడు. "స్టాంపులు తక్కువ అంటించి పంపడం వాళ్ళ తప్పు, నేను డబ్బులు కట్టను. ఈ లెటర్ని రిటర్న్ చేసేయి" అంటూ లోపలికి వెళ్ళిపోయాడు.

పోస్టుమేన్ విస్తుబోయి చూశాడతని వైపు.


ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక

## వినాయక చవితికి

## కాలమ్ దాటని కథల పోటీ

బహుమతుల నగదు మొత్తం రూ.750

రు. 125 చొప్పున మూడు మొదటి బహుమతులు

రు. 75 చొప్పున మూడు రెండవ బహుమతులు

రు. 50 చొప్పున మూడు మూడవ బహుమతులు

సాధారణ ప్రచురణకై ఎంపిక చేసిన కథలకు రు. 30 చొప్పున పారితోషికం వుంటుంది.

* వినాయక చవితి సందర్భాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ పోటీకి కేవలం హాస్య కథలే పంపాలనే నియమం లేదు. రచయితలు సమకాలీన తెలుగు సమాజాన్ని గురించిన ఏ అంశాన్నయినా ఇతివృత్తంగా స్వీకరించవచ్చు.

* అచ్చులో ఖచ్చితంగా కాలమ్ నిడివి దాటని కథలే ఈ పోటీలో పాల్గొనేందుకు అర్హం కాగలవు. అంటే-మీ రచన ఒక అరఠావు మించరాదు.

* ప్రచురణార్థం కలం పేరు సూచించినప్పటికీ, పూర్తి పేరు, చిరునామా రచన వెనుక స్పష్టంగా రాయాలి.

* కథ మీ స్వంతమనీ - ఏ ఇతర పత్రికకూ, ఆకాశవాణికీ, దూరదర్శన్‌కీ ప్రచురణ/ప్రసారాల నిమిత్తం పంపివుండలేదనీ స్పష్టం చేస్తూ హామీ పత్రం తప్పనిసరిగా జతపరచాలి.

మీ రచనలు చేరవలసిన చివరి తేదీ : ఆగస్టు 21

—ఎడిటర్

చిరునామా:
వినాయక చవితి కాలమ్ దాటని కథల పోటీకి,
ఎడిటర్, ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రిక,
పోస్ట్ బాక్స్ నెం: 712, లబ్బీపేట,
విజయవాడ - 520 010.